తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

సోమవారం 8 ఆగస్టు 2022 | 8 పేజీలు

**సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



పెండ్లిపాకుల ప్రాజెక్టులో ముంపునకు గురైనా గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి, భూసేకరణకు నిధులు విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని దేవరకొండ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కలిశారు.పెండ్లిపాకుల ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలని ఆయన కోరారు

# మునుగోడు అభివృద్ధి కొరకు కెసిఆర్‌పై పోరాటం

**నల్లగొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కొరకు కెసిఆర్‌పై పోరాటం కొనసాగిస్తానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేడు అసెంబ్లీ స్పీకర్ రాజీనామా పత్రాలు సమర్పిస్తానని స్పీకర్ స్పందించని యెడల అసెంబ్లీ కార్యదర్శి లిఖితపూర్వకంగా ఇవ్వడం జరుగుతుందని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సమాన స్థాయిలో చూడటం లేదు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఒక విధమైన విధానంతో చూస్తున్నారు. మునుగోడు నియోజకవర్గం మీద ఎందుకు ఇంత వివక్ష ప్రభుత్వం అందరిని సమానంగా చూడాలి. మునుగోడు తెలంగాణలో చిన్న చిన్న పనులు కూడా కాకపోవడంతో రాజీనామాతో నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేకూరుతుందని ఉద్దేశ్యంతో రాజీనామా చేస్తున్నాను. నా రాజీనామా వల్ల ప్రాజెక్టులు, రోడ్లు, భవనాలు, డ్రైనేజీలు, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి. నియోజకవర్గంలో నా సారథ్యంలో జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మున్సిపల్ చైర మ్రన్, కౌన్సిలర్లు ఎంతమంది ప్రజాప్రతినిధులు ఉన్న సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నియోజకవర్గం ప్రజలు ఏంపాపం చేశారో కెసిఆర్, కెటిఆర్ సమాధానం చెప్పాలి. మునుగోడు సమస్యలపై అసెంబ్లీలో ఎన్నిసార్లు ప్రస్తావన తెచ్చిన ఊసులేని సీఎం అదే సిరిసిల్ల గజ్వేల్ మున్సిపాలిటీలు రోడ్లు ఎట్లా ఉన్నాయి. మునుగోడు ఎట్లా ఉంది 10బస్సులు పెడుతా అందరం మళ్లీ చూద్దాం మీరే చెప్పాలి అక్కడికి ఇక్కడికి తేడా అన్నారు. ప్రభుత ్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులు కాలరాస్తుందన్నారు. చండూర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో అద్దంకి దయాకర్ మాట్లాడిన తీరు ఆయన విజ్ఞప్తికి వదిలేస్తున్నాం. నేను ఏలాంటి కామెంట్ చేయను. రేపు 8న అసెంబ్లీ స్పీకర్‌ను కలిసి రాజీనామా ఇస్తాను లేదా అసెంబ్లీ కార్యదర్శి లిఖితపూర్వకంగా రాసిస్తాను. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్‌యాదవ్, అనంతగిరిధర్, అనంత చంద్రశేఖర్‌గౌడ్, రంగన్, భాయ్, వెంకన్న, సాపిడి రాములు, చేపూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్వతంత్ర భారత్ వజ్రోత్సవాలు

**ఇంటింటా మువ్వన్నెల జెండా ఎగరేయాలి**

**సమరయోధుల త్యాగాలను తెలియపరచాలి**

**నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో స్వతంత్ర భారత్ వజ్రోత్సవాలు ఈ నెల 8 నుండి నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో అధికారులు ఏర్పాట్లు పూర్తిగావించారు. అందుకు సంబంధించిన షెడ్యూలును వివిధ శాఖల అధికారులకు పంపారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశాల్లో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ నెల 8న కార్యక్రమాలు ప్రారంభించి 22 వరకు కొనసాగించనున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రాముఖ్యత, సమరయోధుల స్ఫూర్తి, వారి త్యాగాలు, ఉద్యమ చరిత్ర అందరికీ తెలియపరిచేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల్లో ఇంటింటా త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయనున్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు వజ్రోత్సవాలను ప్రారంభిస్తారు. 9న ఇంటింటికి తివర్ణ పతాకాలను అందజేయనున్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలకు, ఇళ్ల కు పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతున్నారు. 10న వన మహోత్సవం, 11న ఫ్రీడమ్ రన్, 12న జాతీయ సమైక్యత రక్షా బంధన్, 13న అన్ని గ్రామపంచాయితీలలో ర్యాలీలు, మూడు రంగుల బెలూన్లు ఎగురవేయడం, 14న జానపద కళాకారుల ప్రదర్శనలు, 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, 16న తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతా లాపన, 17న రక్తదాన శిబిరాలు, 18న జిల్లా స్థాయిలో ఉద్యోగులు, యువతకు క్రీడా పోటీలు, 19న వయో వృద్దులు, అనాధాశ్రమాల్లో పండ్లు, స్వీట్ల పంపిణీ, 20న రంగోళి, 21న జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక సమావేశాల నిర్వహణ, 22న కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలు భావి తరాలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా విద్యా సంస్థల్లో ఈ నెల 10 నుండి 22 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10న పాటల పోటీలు, 11న వ్యాసరచన, 12న పాఠశాల స్థాయిలో ఆట లు, 15న ప్రభాత బేరి, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, జాతీయ జెండాలు ఎగురవేయడం, 16న ఉపన్యాస పోటీలు, సామూహిక జాతీయ గీతాలాపన, 17న చిత్రలేఖనం పోటీలు, 18న మోనో యాక్షన్, 19న రంగోళి పోటీలు, 22న ముగింపు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వజ్రోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కల్వకుంట్ల కుటుంబాన్ని బొంద పెడతాం : బండి సంజయ్

**భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలనను బొందపెట్టి గోల్కొండ ఖిల్లాపై కాషాయ జెండానె ఎగురవేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని బీమనపల్లి, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగ ఆయన మాటాడుతూ పేదల బతుకులు మారాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని ఎన్నికలు వస్తేనే డబ్బులు ఇస్తే ఓటేస్తారనే అహంకారంతో విర్రవీగుతున్న సిఎం కేసిఆర్‌ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్లలో 360 మంది కార్మికులు చనిపోతే పట్టించుకోని కెసిఆర్ పంజాబ్‌లో రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆదుకున్నారని విమర్శించారు. రా ష్ట్రంలో నెం.1 చేనేత ద్రోహి కేసిఆర్ అని ఆరోపించారు. సమస్య ఉంటే నీతి అయోగ్ సమావేశానికి వెళ్లి సమస్యలు వివరించి పరిష్కారం కోసం ఆలోచించాలి కానీ సిగ్గులేకుండా సమావేశానికి వెళ్లకుండా కేంద్రాన్ని బదనాం చేస్తున్నారని విమరి ్శంచారు. ఎన్నికలు వస్తేనే ఓట్ల కోసం డాక్టర్ అంబేద్కర్, ఎన్‌టిఆర్, పివి నర్సింహరావు, ప్రొ॥ జయశంకర్‌లు గుర్తుకు వస్తారని దండేసి దండం పెట్టి హామిలు ఇస్తాడని, ఎన్నికల అనంతరం హామిలను విస్మరిస్తారని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బ్రతికి ఉన్నప్పుడు అడుగడుగునా అవమానించి పరోక్షంగా ఆయన చావుకు కారకుడని గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పాలని అన్నారు. అందితే జుట్టు, అందకపోతే కాళ్ల పట్టే నైజం కేసిఆర్‌దే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు గూడూరు నారా యణరెడ్డి, జిట్ట బాలకృష్ణరెడ్డి, గొంగిడి మనోహర్‌రెడ్డి, కర్ణాటి దనుంజయ, ఆలె బాస్కర్, నాయకులు మేకల చొక్కారెడ్డి, ఎన్న ం శివకుమార , సురుకంటి రంగారెడ్డి, చింతల రామకృష్ణ, కేసారం కృష్ణారెడ్డి, తిక్క కృష్ణ, బండిరాల సుశీల, దోర్నాల సత్యం, గంజి బస్వలింగం, పల్లెకాడి బస్వయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన ఉత్పత్తులను హైదరాబాద్ మార్కెట్‌కు తరలించండి

**భువనగిరి, ఆగస్టు 07 ప్రభాతవార్త :**



హైదరాబాద్‌కు అతి చేరువలో ఉండి మేలైన రవాణా సౌకర్యం కలిగి ఉండడం వల్ల ఉద్యావన ఉత్పత్తులను హైదరాబాద్ మార్కెట్‌కు తరలించడం చాలా సులభమని రాష్ట్ర ఉద్యావన కమీషనర్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయన పర్యటించి మాట్లాడుతూ కష్టపరిస్థితుల్లో సగటు మనిషి తీసుకోవాల్సి న దానికన్నా తక్కువ కూరగాయలను వినియోగిస్తున్నారని కాబట్టి ప్రతీ ఊరిలో 25 నుండి 50 ఎకరాల్లో కూరగాయల సాగు చేస్తేకానీ జిల్లా జనాబాకు సరిపడా కూరగాయాలు అందించలేమన్నారు. కాబట్టి రైతులు కూరగాయల సాగుపై దృష్టిసారించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌ఫాం సాగును ప్రోత్సహిస్తున్న తరుణంలో జిల్లాను ఆయిల్‌ఫెడ్‌కు కేటాయించడం జరిగిందని 2023 సంవత్సరానికిగాను 6800 ఎకరాల ఆయిల్‌ఫాం సాగు లక్ష్యాన్ని జిల్లాకు కేటాయించడం జరిగిందని, వివరాలను సంబంధిత అధికారుల వద్ద సేకరించాలని అన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామ రైతు గోపాల్‌రెడ్డి, రైతు హనుమంత్‌రెడ్డి జామ, డ్రాగన్ ఫ్రూట్స్, ఖర్జురా తోటలను చౌటు ప్పల్ మండలం లింగోజిగూడెం రైతు కోటేశ్వర్‌రావు మామిడి, బత్తాయి, జామ, సీతాఫలం తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు గోపాల్‌రెడ్డిని హనుమంత్‌రెడ్డిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యావన పట్టు పరిశ్రమల శాఖ అధికారిణి అన్నపూర్ణ, డ్రిప్పు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాగు ఉధృతికి వ్యక్తి గల్లంతు

**తుంగతుర్తి, ఆగస్టు 07, ప్రభాతవార్త:**



**వాగు వద్ద గాలింపు చర్యలు చేపడుతున్న అధికారులు**

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటిపోయి ఓ వ్యక్తి వాగులో కొట్టుకుపోయి గల్లంతయిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కురుస్తున్న వర్షాలకు రుద్రమ్మ చెరువు అలుగు పోయడంతో అన్నారం గ్రామం వద్ద ఉన్న బంధం వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గ్రామానికి చెందిన పిట్టల నారాయణ వయసు 70 సంవత్సరాలు శనివారం సాయంత్రం తన వ్యవసాయ భూమి నుండి గేదెలను తోలుకొని మధ్యలో ఉన్న బంధం వాగును దాటుతుండగా వాగు ఉధృతికి కొట్టుకొని పోయి గల్లంతయ్యాడని తెలిపారు. ఈ మేరకు అతడి ఆచూకీ కోసంవాగు లో గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్ ఏఎస్ఐ కాజాతో పాటు పలువురు గాలింపు చర్యలో పాల్గొంటున్నారు. వాగులో గాలింపు కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం రంగంలో దించుతున్నట్లు తాసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు.

# బండి పాదయాత్రకు ఘనస్వాగతం పలకాలి

కట్టంగూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఈనెల 9వ తేదీన నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలో బిజెపి తెలంగాణ పార్టీ అధ్యక్షులు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ మూడోవిడత యాత్ర ప్రవేశిస్తున్నందున బిజెపి శ్రేణులు పెద్దఎత్తున హాజరై స్వాగతం పలకాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యర్శి చనమోని రాములు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం కట్టంగూర్‌లో బిజెపి మండలపార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్ సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, మాజీ మండల అధ్యక్షులు ముడుసు బిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాదురు వెంకటరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పుల కరం శంకర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, గున్నాల నాగరాజ్, మండల ప్రధాన కార్యదర్శి తండు సైదులు,ఓరుగంటి హరిబాబు, గదపాటి శంకర్, కట్ట గోపికృష్ణ, ముడుసు శంకర్, బసవోజ్ వినోద్ పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



వాగును పరిశీలిస్తున్న నూనె వెంకటస్వామి

కట్టంగూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాల క్రితం తెగిపడ్డ కట్టంగూర్ అంగడికి, అంబేద్కర్ కాలనీకి మధ్యనున్న బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోక పోవడం వలన, పెద్దవాగు ఉప్పొంగిందంటే, సుమారు 50 దళిత కుటుంబాలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన వాగును పరిశీలించి మాట్లాడుతూ సుమారు రూ.5కోట్ల అంచనాతో బ్రిడ్జి నిర్మాణమే కాకుండా, వాగు ఉప్పొంగినప్పుడు ఇళ్ళల్లోకి నీరు వెళ్ళకుండా 1000 మీటర్ల వరకు కరకట్టల నిర్మాణం జరిపి శాశ్వతమైన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆధునిక యుగంలో హైవే ప్రక్కన కట్టంగూర్ పెద్దవాగు కారణంగా ప్రజలు నిరంతరం నిరాశ్రయులు అవుతుండడంపై చర్యలు తీసుకోవాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆయన వెంట బండారు శ్రీనివాస్, నామ గోపాల్, ఎన్నమళ్ళ పృథ్వీరాజ్ , పోతపాక విజయ్,స్థానికులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

డిండి, ఆగస్టు 7 ప్రభాతవార్త



అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మండల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.డిండి ఎంపిటిసి ఎటి రాధికాకృష్ణ ఐబి భూముల విషయంపై సభ దృష్టికి తీసుకురాగా అట్టి విషయంపై తెలంగాణ వ్యాప్తంగా ఈసమస్యపై అధికారులందరు సమిష్టి కృషి చేస్తున్నామని తహసీల్దార్ ప్రశాంత్ సమాధానమిచ్చారు. ఈసమస్యపైన ఎంపీపీ గారిని జిల్లా స్థాయి మీటింగ్లో సభ దృష్టికి తీసుకువెళ్లాలిసిందిగా తహసీల్దార్ ప్రశాంత్ కోరారు. ఎంపిటిసి వెంకటయ్య డిండి గ్రామకంఠంపై హద్దుల గూర్చి సభ దృష్టికి తీసుకురాగా ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని సభాపూర్వకంగా తహసీల్దార్‌ప్రశాంత్ హామీనిచ్చారు.మిషన్ భగీరథ వాటర్ సమస్యపై సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న,ఎంపీటీసీ రాధిక సభ దృష్టికి తీసుకొచ్చి పట్టణంలో వాటర్ సమస్య తీవ్రంగా నెలకొంది అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలి ఈనెల ఆగస్ట్ 15 వరకు తప్పనిసరిగా రైతులందరూ ఈకేవైసీ నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏఈవో వెంకటేష్ సభాపూర్వకంగా రైతులకు తెలిపారు. ఎంపీటీసీ దింతినేని శ్రీలత సభ దృష్టికి టీ గౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పాఠశాలకు కాంపౌండ్ కూడా లేకపోవడం అందులో మధ్యాహ్న భోజన వంట చేసే వంటమనిషి లేకపోవడం, బోరు సదుపాయం నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో పిల్లలకు మధ్యాహ్న భోజన సమయంలో తాగునీరులేక హౌజుల్లో పురుగులు పడిన అట్టి వాడని సాగడంతో పిల్లల అనారోగ్యానికి గురవుతున్నారని,సభలో ఎంపిటిసి విద్యాధికారి సామ్యానాయక్ ముందు తీవ్రంగా వాపోయింది. కార్యక్రమంలో ఎంపీడీవో డానియేల్ తహసీల్దార్ ప్రశాంత్ మండల స్పెషల్ ఆఫీసర్ వీరప్పఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిండిలో అంగన్‌వాడీ వారోత్సవాలు

డిండి, ఆగస్టు 7 ప్రభాతవార్త

డిండి మండలంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిపి మాధవరం సునీతా జనార్ధన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని పిల్లలకు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని, బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లి ఖచ్చితంగా పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బూషిపంగ వెంకటయ్య,సూపర్ వైజర్ కల్లు రేణుకరెడ్డి.వార్డు మెంబర్ కృష్ణమ్మ.అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,లావణ్య,సత్యవాణి, ఆయలు సైదమ్మ నాగమణి గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

దేవరకొండ లయన్స్ సేవలు అభినందనీయమని చిన్నఆడిశర్లపల్లి సర్పంచి గడ్డం శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్న దిశర్లపల్లిలో 85 మంది కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరో 14మందికి కంటి ఆపరేషన్‌గా గుర్తించి సికింద్రాబాద్లోని లయన్స్ పుష్పలి హస్పిటల్లో ఉచితంగా వారికి కంటి ఆపరేషన చేస్తారని అన్నారు.మానవుని జీవితంలో కబాల ముఖ్యమైన అవయమన్నారు. పేద ప్రజలు ఖర్చుతో కూడుకున్న కంటి వైద్యానికి చేసుకోవడం కష్టంగా మారింది. దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం. అభినందనీయమని అన్నారు. పేద ప్రజలు లయర్స్ క్లబ్ నిర్వహించే ఉచిత కంటి పరీక్షలును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచి మంగ్యానాయక్, దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నీలా రవికుమార్,లయన్ జర్సీ,సాంసన్,నీలా బుచ్చయ్య, డాక్టర్ రావత్ హరినాయక్ వార్డు సబ్యులు పిల్లి శ్రీను, గుండాల వెంకటమ్మ పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

వీఆర్ఎలు చేపట్టిన నిరవదిక సమ్మె నేటికి 14 రోజులు గడుస్తున్న సీఎం కేసీఆర్ మాత్రం పట్టించుకోవడం లేదని అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఎల సమస్యలు పరిష్కరిసామని ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని మండల వీఆర్ఎల సంఘం అధ్యక్షుడు రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆంఎలు నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతు గత 14 రోజుల నుండి వీఆర్ఎలు నమ్మె చేస్తున్న ప్రబుత్వం కనీస స్పందనలు లేదన్నారు. వీఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల వారసులకు వారి స్థానంలు ఉద్యోగం కల్పించాలన్నారు. అర్హులైన వీఆణలకు ఉద్యోగ భద్రత, పదొన్నతులు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్ఎలు విజయ్, రామకృష్ణ, రజిత, లింగం, నత్తయ్య, రాములు పాల్గొన్నారు.

# మిల్లర్లు లేవీ బియ్యాని త్వరగా పూర్తి చేయాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

రైతుల వద్ద కనీస మద్దతు ధరకు కోనుగోలు చేసిన ధాన్యం లేవీ బియ్యాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రభు త్వానికి అప్పగించాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘుషందన్ పేర్కోన్నారు. శనివారం మండల పరిధిలోని పలు మిల్లుల్లో తనికి చేసి మిల్లులో ఉన్న ధాన్యాన్ని, ఎంత వరకు సురక్షితంగా ఉన్నాయని, ఇటీవల వర్షాలకు ఏమైన తడిసి ఎంత ధాన్యం తడిసిందని అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ధాన్యం కొంత తడవగా అరబెట్టామని మిల్లుల యాజమానులు తెలిపారని అన్నారు. భారత ఆహార సంస్థకు లేని బియ్యాన్ని త్వరతగతిన పంపాలని లేకపోతే మిల్లుల అనుమతులు రద్దయ్యే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఆయన వెంట మిల్లుల సంఘం అధ్యక్షుడు నర్సింహ పాల్గొన్నారు.

# ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ఈ నెల 9, 10 తేదీలలో జిల్లాకు రానున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించిన యూత్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సంగ్రామ పాదయాత్ర జిల్లాలో జరగనున్న నేపథ్యంలో కార్యకర్తలకు యాత్ర ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. టఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, కంకణాల నివేదిత, రాజశేఖర్‌రెడ్డి, మండల వెంకన్న, పోతేపాక లింగస్వామి, వేదాంతం గోపినాథ్, పొట్లపల్లి నర్సింహ, శంకర్, బొడిగె లక్ష్మయ్యగౌడ్, వనజ వాసుదేవ్, రూపని లింగస్వామి, ఐతరాజు సిద్ధు, శ్రావణ్, గరిషె నరేష్, నర్సింగ్ వెంకటేశం, మైల పరమేష్, గరిషె శ్రీనివాస్, రాచకొండ మల్లేష్, బుస్సు నర్సింహ, సిందం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ సేవలు అభినందనీయం



చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్‌లు పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, అంతటి వెంకటేశంగౌడ్‌లు అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 5.16 లక్షలు, అదే విధంగా పేరేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 3 లక్షల వ్యయంతో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం సమకూర్చిన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, షూస్, హార్లిక్స్ పొట్లాలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మౌనిక, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, సైదులు, సులోచన, దివీస్ పరిశ్రమ ప్రతినిధులు, వల్లూరి వెంకటరాజు, బి. గోపి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కిష్టయ్య జన్మదిన వేడుకలు



చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్‌విండో చైర్మన్, శాలివాహన సంఘం రాష్ట్ర రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ కిష్టయ్య జన్మదిన వేడుకలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి ఆయనను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గుండ్రాంపల్లిలో ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశం గౌడ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ బత్తుల నర్సింహగౌడ్, బుస్సు వరప్రసాద్, బొడిగె అంజయ్యగౌడ్, భీమిడి చిన్నవెంకటరెడ్డి, మహ్మద్ గాలీబ్, బొడిగె రవీందర్, అంతటి సత్తయ్య, భీమిడి సత్యం, ముత్యాలు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతి



చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు నాయకులు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ గుండ్రాంపల్లి కేంద్రంగా సుమారుగా ఏడు గ్రామాలతో పాటు ఆయా గ్రామాల గ్రామపంచాయితీ తీర్మాన ప్రతులను తీసుకుని రావాలని చెప్పారని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడిగె అంజయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి కొయగూర నర్సింహ, అన్నెబోయిన వెంకటేశం, బొడిగె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిని సన్మానిస్తున్న ఎంపిడిఓ, కార్యాలయ సిబ్బంది

**ఎన్ఏఎస్‌పి కమిటీ సభ్యులుగా సూదిరెడ్డి నియామకం**

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

నేషనల్ సోసల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఏఎస్‌పి) జాతీయ సాంఘీక సహాయక కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి నల్లగొండ జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి గౌడ్, అమ్మనబోల్ సర్పంచ్ బద్దం వరలక్ష్మీ రాంరెడ్డి, ఎంపిఓ సత్యనారాయణ, ఏపిఓ యాదయ్య, సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ తీర్మానం



**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

అమ్మనబోలు గ్రామాన్ని పరిసర 14 గ్రామపంచాయితీలతో కలుపుకుని నూతనమండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాలలో చేస్తున్న పోరాటాలను , ప్రజల ఆకాంక్షలను పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని అమ్మనబోలు, బాజకుంట, నక్కలపల్లి, బెండల్ పహాడ్ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిల విజ్ఞప్తి మేరకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సర్వసభ్యసమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.తమ డిమాండ్‌కు సానుకూలంగా స్పందించినందుకు ఎంపిపి మరియు మండల ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు మరియు ఎంపిటిసిలు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మనబోలు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి



సర్వసభ్య సమావేశంలో నిరసనలు తెలుపుతున్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

అమ్మనబోలు మరియు పరసర 14 గ్రామపంచాయితీలను కలిపి అమ్మనబోలు మండంలగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల సాధన సమితి సభ్యులు మండల సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో మండల సాధన సమితి సభ్యులు అమ్మనబోలు, నక్కలపల్లి, బాజకుంట, బెండల్ పహాడ్ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్లకార్డులు పట్టుకుని సమావేశాన్ని అడ్డుకున్నారు.అమ్మనబోలును మండలంగా ప్రకటించే వరకు ఇదే విధంగా సర్వసభ్య సమావేశాలను అడ్డుకుంటామని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి 14 గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# తిరంగా ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలను ఎండగట్టడానికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి స ంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రను జయప్రదం చేయాలని మండల ఇంచార్జ్ పోతెపాక లింగస్వామి , నియోజకవర్గ కన్వీనర్ మండల వెంకన్నలు పిలుపునిచ్చారు.ఈ నెల 12న నార్కట్‌పల్లిలో ప్రారంభం కానున్న 3వ విడత పాదయాత్రకు సంబంధించి మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి తిరంగ్ యాత్రా కార్యక్రమం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోతులపాటి అరుణ, పజ్జూరి వెంకట్ రెడ్డి, మల్లెబోయిన రమేశ్, శేపూరి రాజు, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, గుడుగుంట్ల సాయన్న, చెరుకు లింగస్వామి, మద్దం మల్లారెడ్డి, వనం శంకర్, కట్టంగూరు శ్రీహరి, తులసి మహేశ్, రాకేశ్, శ్రీకాంత్, నాగరాజు, రుపాని సతీష్, కల్లూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన వంగాల జానమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుని ఆర్థిక పరిస్థితి అనుకూలించక ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మాజి శాసన సభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరైన చెక్కును స్థానిక టార్‌ఎస్ నాయకులు శనివారం ఆమెకు అందజేశారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7ః**

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా నిర్మల పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో దపవత రగతి వరకు చదువుకున్న స్నేహితులంతా అదివారం స్థానిక నిర్మల పాఠశాలలో కలుసుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు అస్యాయంగా తమ కుటుంబాల విషయాలను, సాధక బాధాలను పంచుకున్నారు. సందరభంగా తమకు విద్యాబుద్దులు నేర్పి, ఉపాధ్యాయులకు కూడా ఒక చోట చేర్చి వారిని సన్మానించారు. అనంతరం గత స్మృతులను నేమరవేసుకుంటూ ఉత్సాహాకంగా, ఉల్లాసంగా స్నేహితులంతా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు థామస్ సిస్టర్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డొనిమిక్, విజయ్, లిల్లీ థెరిస్సా, విద్యార్థులు లోకేష్, లక్ష్మణ్‌రావు, నర్సిరెడ్డి, రామయ్య, అయ్యన్న, వెంకటేశ్వర్లు, సైదులు, విజయ్, రాజేష్, ఈశ్వర్, ప్రాసద్, సాధక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ అధ్యక్షునికి ఉత్తమ సేవల అవార్డు



అవార్డును అందుకుంటున్న దృశ్యం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7ః**

హాలియా వాసవి క్లబ్ అధ్యక్షుడు కొండూరు శోభన్‌బాబు తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి అదివారం గుంటూరు జిల్లా మంగళగిరి ఐలాండ్ రిసార్ట్‌లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ పాత సుందర్శన్ వారికి ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు ఫిన్ అందజేశారు. కార్యక్రమంలో గవర్నర్ కోటగిరి రామకృష్ణ, అరసీ ఉపప్పల విద్యాసాగర్ జెడసీ నూనె కిషోర్ తదితరులు ఉన్నారు.

# చేనేత దినోత్సవం సందర్భంగా సన్మానం

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7ః**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్యజయమ్మలను అత్మీయ మిత్రులు అదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మందా సైదులరావుగౌతమ్, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, యడవల్లి సోమశేఖర్, మద్దిమడుగు కిశోర్, మద్దిమడుగు మార్కు, నకిరేకంటి సైదులు, ప రవి, రాపోలు వాసు, రాపల్లి శ్రీనివాస్, బోడో నారాయణ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్షలు

**-పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎఎస్‌పి, డిఎస్‌పి**



డిఎస్‌పి వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 7 ప్రభాతవార్త**

తెలంగాణ పోలీస్‌శాఖ అధ్వర్యంలో అదివారం నిర్వహించిన ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్షలు మిర్యాలగూడ పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తంలో 6 కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 2,459 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 2,382మంది హాజరయ్యారు. 107 మంది హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు ఎస్‌పి మహ్మద్ అశా ్వక్, డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా అన్ని జీరాక్స్, ఇంటరెన్నెట్ సెంటర్లను పూర్తిగా మూసివేయడంతో పాటు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్లతో పాటు బందోబస్తు నిర్వహించగా పరీక్షలు ప్రశాంతంగా ముసిగినట్లు పేర్కొన్నారు. సిఐలు మండవ శ్రీనివాస్‌గౌడ్, నిగిడాల సురేష్, సత్యనా రాయణరావు, ఎస్ఐలు సైదిరెడ్డి, ఎఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటా: జానారెడ్డి



రామాజోగేశ్వర్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**త్రిపురారం, జూలై 7 ప్రభాతవార్త**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల రామాజోగేశ్వర్‌రావు(95) మృతి పార్టీకి తీరనిలోటని, అయన కుటుంబానికి అండగా ఉంటానని సిఎల్‌పి మాజీ నేత కుంద నారు జానారెడ్డి అన్నారు. మండలంలోని అప్పలమ్మగూడెం మృతి చెందిన రామాజోగేశ్వర్‌రావు కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి అయన కుటుం బానికి ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని వ్యక్త ం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లింగయ్య,నాయకులు ఉషానాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.

# వీఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

**-పిఅర్‌టియు జిల్లా అధ్యక్షులు కోటయ్యయాదవ్**



వీఅర్ఎలకు మద్దతు తెలుపుతున్న పిఅర్‌టియు జిల్లా అధ్యక్షులు కోటయ్యయాదవ్

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 7 ప్రభాతవార్త**

డిమాండ్ల సాధన కోరుతూ మిర్యాలగూడలో వీఅర్ఎలు చేస్తున్న నిరసన దీక్షలకు అదివారం పిఅర్‌టియు నల్లగొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్ మద్దతు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కిందిస్థాయి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు దోరణి సరైందికాదన్నారు. గ్రామాల్లో వ్యక్తులు భూములకు సంబంధించిన పూర్తి సమాచారం వీఅర్ఎ, వీఅర్ఓలకే తెలుస్తుందన్నారు. వీఅర్ఓ వ్యవస్థ రద్దు, వీఅర్ఎల సమ్మెతో రెవిన్యూశాఖలో సమస్యలు పేరుకపోతున్నాయన్నారు. వీఅర్ఎలకు సిఎం కెసిఅర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సరాన్నల వెంకయ్యయాదవ్, జనార్ధన్, జీవన్, సైదులు, సురేష్, భాషా, శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వర్‌రావు, చంద్రయ్య, చాంద్‌పాషా, రాములు, వెంకయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

**మిర్యాలగూడ అర్బన్ , అగస్టు 7 ప్రభాతవార్త**

జనాభా దామాషా ప్రకారం బిసిలకు విద్య, ఉద్యోగ, సామాజిక, అర్థిక, రాజకీయ రంగాల్లో సమాన ప్రతినిధ్యం దక్కలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. మేమెంతో మాక ంత వాటా పేరుతో అదివారం ఢిల్లీలోజరిగిన అకిలభారత జాతీయ ఓబిసి మహాస భకు హాజరైనట్లు పేర్కొన్నారు. దేశ రాజధానిలో జరుగుతున్న ఈ మహాసభకు 29 రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందన్నారు. మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తేనే బిసిలు అభివృద్ధి చెందుతారని, బిసిల కులగణన, ప్రత్యేక బిసి మంత్రిత్వశాఖ చట్టసభల్లో ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, బంటు వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, మురళి, దుర్గయ్య, రవి, కవిత, సావిత్రి, సుధాకర్‌లున్నారు.


IN THE COURT OF THE HON'BLE SPECIAL COURT FOR TRIAL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES: RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR
C.O.P.NO. 5 OF 2021

BETWEEN
MS. MEENAKSHI INFRASTRUCTURES PVT LTD ...PETITIONER
AND
Y. ANTHI REDDY AND OTHERS ....RESPONDENTS
TO.
1) Y. ANTHI REDDY, S/O.RAJI REDDY, AGED ABOUT 78 YEARS, OCC AGRICULTURE, R/O. TIRUMALAGIRI P A PALLY, DUGYALA, PEDAADISARLAPALLY, NALGONDA, TELANGANA STATE. (R1)
2) SRI. Y. PRATAP REDDY, S/O. RAJI REDDY, AGED ABOUT 54 YEARS, OCC: BUSINESS R/O. H.NO.8-3-833/174, YELLAREDDYGUDA HYDERABAD, TELANGANA STATE (R3)
3) MRS. Y. NEELIMA, D/O. Y. PRATAP REDDY AGED ABOUT 34 YEARS, OCC: HOUSE WIFE, R/O. PLOT NO.174. PHASE II, BEHIND KAMALAPURI COLONY ASSOCIATION BUILDING, KAMALAPURI COLONY, HYDERABAD (R7)
4) SRI. Y. RAJASEKHAR REDDY, S/O. Y. PRATAP REDDY AGED ABOUT 32 YEARS, OCC: BUSINESS R/O. PLOT NO.174. PHASE-II, BEHIND KAMALAPURI COLONY ASSOCIATION BUILDING, KAMALAPURI COLONY, HYDERABAD (R8)
5) Y. KALYANI, D/O. Y. PRATAP REDDY AGED ABOUT 29 YEARS, OCC: STUDENT, R/O. PLOT NO.174, PHASE II, BEHIND KAMALAPURI COLONY ASSOCIATION BUILDING, KAMALAPURI COLONY, HYDERABAD
(RESPONDENT NOS.1,3,7,8 AND 9). (R9)

Please take notice that the Petitioner has filed the above case i.e.COP.NO. 5 OF 2021 on the file of Hon'ble Special Court For Trial And Disposal of Commercial Disputes: Ranga Reddy District against above mentioned Respondents Nos. 1,3,7,8 and 9 in the above said COP. The said case is posted on 30-08-2022 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10:30 A.M. otherwise you will be set exparte on the said day and the same will be decided on merits.

By Order of the Court.
V.SRINIVAS, Y.BHASKER
Advocates
Res:H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34 Ph.no. 9848996008.

## ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.24 వేలు ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్ ఆగస్టు 07 ప్రభాతవార్త

ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణానికి చెందిన బాలబోయిన లక్ష్మి, వీసం సింధు కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.12వేల చొప్పున రూ.24 వేలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులుసులువ శ్రీను మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం సందర్భంగా తమ మిత్రుడైన బాలబోయిన వెంకన్న, వీసం మధులు మృతి చెందగా గతంలో రూ.లక్ష చొప్పున అందజేశామని, మరల వారి పిల్లల చదువులకు రూ.12 వేల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మురళి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, రవీందర్, చందు, శ్రీనివాసరెడ్డి, కృష్ణ, లక్ష్మి, దస్తగిరి, వీరయ్య,రామకృష్ణలు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ తల్లి జాతర

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 07 ప్రభాతవార్త

యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లి జాతరను ఆదివారం పట్టణంలో యాదవ కులస్తులు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పట్టణంలోని గోవిందాపురం రోడ్డులో ఉన్న గంగమ్మ గుడి వద్ద భక్తులు మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు బారులు తీరారు. గంగమ్మ తల్లికి పట్టువస్త్రాలతో, గజపూలమాలలతో అలంకరించి పసుపు, కుంకుమ, పంచామృతాలతో అభిషేకాలు, పూజలు చేశారు. డప్పుల నృత్యాలతో, మేళతాళాలతో నృత్యాలు చేస్తూ మహిళలు బోనాలు, నీటి బిందెలు ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయప్రాంగణంలో గొర్రెపోతులను, మేకపోతులను, కోళ్లను అమ్మవారికి బలిహరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్స న్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, మంజుల హరిబాబు, చిట్యాల అమర్‌నాథరెడ్డి, దొంతిరెడ్డి పద్మ, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల ఉత్సవం

మేళ్ళచెరువు ఆగస్టు 07 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శ్రావణ ఆదివారం సందర్భంగా గ్రామ ప్రజలంతా బోనాల ఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లికి, అంకమ్మ తల్లికి, గ్రామదేవతలందరికీ స్థానిక మహిళలంతా భక్తి శ్రద్ధలతో నెత్తిపై బోనాలు పెట్టుకొని మేళతాళములతో, భజన కోలాటములతో పురవీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయాలలో భక్తులంతా ప్రద క్షణలు, విశేష అర్చనలు, పూజలు, అన్నప్రసాదవితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జడ్పిటిసి చాగంరెడ్డి ఎ ద్మగోవిందరెడ్డి, ఉపసర్పంచ్ బుసా లక్ష్మిశ్రీనివాసరావు, గ్రామపెద్దకాపులు, ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలంతా ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## డీలర్‌షాప్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్

తిరుమలగిరి ఆగస్టు 07 ప్రభాతవార్త



మున్సిపాలిటీపరిధిలోని 3వ వార్డు ఆదర్శనగర్‌లో డీలర్‌షాప్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్‌ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండేవిధంగా రేషన్‌షాప్ వును ఈ వార్డులో ప్రారంభించడం జరిగిందని, ప్రజలందరు వి నియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరుమలి యాదగిరి, కౌన్సిలర్ బత్తుల శ్రీను, మాజీ ఎంపిపి సతీష్, నాయకులు నరోత్తమరెడ్డి, రవీందర్, నా ని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ఉత్సవాలు

తిరుమలగిరి ఆగస్టు 07 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆరోగ్యశ్రీ వారోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జ్ కందుకూరి సోమన్న మాట్లాడుతూ 2004 ఆగస్ట్ 7న ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో గుండె జబ్బులతో బాధపడుతున్న వేలాదిమంది చిన్నారులకు ప్రభుత్వమే ఉచిత ఆపరేషన్లు చేయాలని హైదరాబాద్ నగర ంలో ట్యాంక్‌బండ్ వద్ద వేలాదిమంది గుండె జబ్బు చిన్నారులకు చేరదీసి మంద కృష్ణమాదిగ నాయకత్వంలో నడిపిన పోరాట ఫలితంగానే ఆరోగ్యశ్రీ ఆపరేషన్లు అని చెప్పారు. అప్పుడు చేసిన పోరాట ఫలితంగానే ఏర్పడిందని ఆరోగ్యశ్రీ కార్డు అని చెప్పారు. పెన్షన్ల కోసం పోరాటం చేసింది కూడా ఎంఆర్‌పిఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జంబుద్వీప జనసమితి రాష్ట్ర కన్వీనర్ ఫతేపురం యాదగిరి, ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, వేముల వెంకన్న, ఫతేపురం సుధాకర్, సోమేష్, ఈశ్వర్, పాషా, గిరి, పరు శురాములు, సుమన్, యాకన్న, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

తిరుమలగిరి ఆగస్టు 07 ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండల చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ సామాజిక మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో అత్యధిక మంది చేనేత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని, నానాటికి చేనేత కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా మారి దయనీయంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేనేత కార్మికులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేనేత కార్మికులను గుర్తించి అభివృద్ధి చేస్తామని, నాటి నుండి నేటివరకు శూన్యంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త వంగరి బ్రహ్మం, బిజెపి మండల అధ్యక్షుడు వంగరి సోమయ్య, మధు, రవి, కృష్ణ, రమేష్, సోమకృష్ణ, ఉమేష్, ఉప్పలయ్య, సత్యనారాయణ, శేఖర్, కొండయ్య, వెంకటయ్య, జయరాములు, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దే

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 07 ప్రభాతవార్త

చేనేత రంగాన్ని నేతన్న జీవితాలకు రక్షణ కల్పించాలని బీమా ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ కొనియాడారు. ఆయన ఆదివారం చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి,హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఫ్లెక్సీలకు నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడుతూ గతంలో పరిపాలించిన ఏ ప్రభుత్వం కూడా చేనేత రంగాన్ని పట్టించుకోలేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జిఎస్‌టితో నేతన్నల నడ్డివిరిచారని, తక్షణమే చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నేతన్నల, కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదుకుంటుందన్నారు. మొదటపద్మశాలీసంఘం జెండాను ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎర్రమాద గిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముశం నర్సింహా, మండల ఉపాధ్యక్షుడు నక్క గిరి, ఏలె లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రావిరాల యుగంధర్, పద్మశాలీ సంఘం నాయకులు చెరుకుపల్లి నర్సింహా, బాలెన సైదులు, సత్యనారాయణ, శ్రీను, రవి, నాగరాజు, వేణు, మధు, ఆదినారాయణ, నరేష్, చంద్రయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

తిరుమలగిరి ఆగస్టు 07 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలకేంద్రంలో 11వ వార్డులో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగను విశ్వ బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ నూతన గుడి నిర్మాణం కోసం ఎల్సోజు మదనాచారి, సోమయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.2లక్షల విరాళంగా ఇచ్చి నూతన గుడి నిర్మాణంలో భాగస్వామ్యం అయినందుకు విశ్వ బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో వారికి శాలువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ నరేష్, దీన్‌దయాల్, రవీందర్, నాని శ్రీను, పేతూరు భాస్కర్, చింటు, మల్లికార్జున్, శ్రీనివాస్, విశ్వ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత కార్మిక దినోత్సవ వేడుకలు

చింతపల్లి ఆగస్టు 07 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో జాతీయ చేనేత కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల పద్మశాలీసంఘం అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేనేత కార్మికుల అభివృద్ధి కోసం చేనేత బంధు పెట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమనివారు పేర్కొన్నారు. అదేవిధంగా హ్యాండ్లూమ్ కంపెనీలకు తెలంగాణ రాష్ట ప్రభుత్వం చేయూతనందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రతి చేనేత కార్మికునికి పింఛన్ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడైన పున్న సత్యనారాయణను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి గణేష్, పున్న సత్యనారాయణ, రావిరాల శ్రీనయ్య, జిల్లా జగదీష్, కాంతయ్య, రావిరాల శ్రీనివాస్, గంజి శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, అంకం శేఖర్, పున్న నర్సింహ, పురుషోత్తం, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన టిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి ఆగస్టు 07 ప్రభాతవార్త

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త నండె ఏసు ఆదివారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో గాయపడిన ఏసును మాల్ వెటినగర్‌లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నండె ఏసును పరామర్శించారు. వీరి వెంట బి.శేఖర్‌రెడ్డి, రామారావు, రవి, వస్కుల భారతయ్య, నల్ల శంకర్, గంటెల ఆంజనేయులు, సోమలింగం, శంకర్, కృష్ణ తదితరులున్నారు.

## ఘనంగా నృసింహునికి గరుడ వాహన సేవ

మఠంపల్లి ఆగస్ట్ 07 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు, అర్చనలు జరిగాయి. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అనంతరం గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బోనాల పండుగ

మఠంపల్లి ఆగస్ట్ 07 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను మండలకేంద్రంలో భక్తులు భక్తి, శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని బోనాలు సమర్పించి గ్రామ దేవతలకు ముత్యాలమ్మ, ఆండాలమ్మ, పెద్దమ్మ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటే పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం. ప్రతి సంవత్సరం గ్రామ దేవతలకు బోనాలు ఆనవాయితీ వస్తుందని వారన్నారు. ముందుగా గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ జాల కిరణ్ బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి అనంతరం బోనాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాలు

నాగారం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో బోనాలు పూజించి డబ్బు చప్పులతో ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా అందరూ సుఖశాంతులతో ఉండాలని దేవతకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం బోనాల వేడుకలు

తుంగతుర్తి, ఆగస్టు 07, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం శ్రావణమాసపు బోనాలు వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఉన్న ముత్యాలమ్మ గుడులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ముత్యాలమ్మ తల్లి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు యువతులు అందంగా బోనాలను బొట్లతో అలంకరించి బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి ఆయా గ్రామాల్లో ఉన్న ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవతకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులుతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు.

## వర్షానికి కూలిన ఇల్లు

నాగారం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామానికి చెందిన రంగు వెంకటేశం ఇల్లు కూలిపోయింది. సుమారు 70000 రూపాయల ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా దోస్తుల దినోత్సవం వేడుకలు

**ఆలేరు టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో 95/96 బ్యాచ్ దొస్తులు ఒకరి నొకరు ఆ లింగనం చేసుకొని ఘనంగా దొస్తుల దినోత్సవం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మాజి సర్పంచ్ దాసి సంతోష్ మాట్లాడుతూ, ఎదుటివాడిని లోని లోపాలను భరించే వాడే నిజమైన దొస్తులు అని, మనకు నిత్యం గురువుల బోధించి దారి చూపి తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన దొస్తులు అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, గడసంతల మధుసూదన్, జింకల రామకృష్ణ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఆలేరు టౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని, పద్మశాలి సంఘం, యువజన విభాగ సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘనంగా సన్మానం చేసి, స్థానిక పద్మశాలి సంఘం భవనం నుండి దుర్గమ్మ గుడి వరకు పద్మశాలి కులస్తులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బింగి నర్సింహా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విధించినటువంటి చేనేత వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేయాలని, మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, చింతగింది మురళి, దాసి సంతోష్, కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి బడుగు జాంగిర్, యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శి, ద్వారపు శంకర్, కుందన భాను చందు, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్, చిక్క శ్రావణ్, గుజ్జ అశోక్, వెంకటేష్, కే మల్లేష్, సిహెచ్ వెంకటేష్, ఉపేందర్, ఉపేష్, ఆంజనేయులు, ఉప్పలయ్య, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేటలో...**

నేత కార్మికుల కోసం చేనేత బందు ప్రకటించాలని రాజపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ కోరారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలోని పద్మశాలి కమిటీ హాల్‌లో చేనేత దినోత్సవాన్ని పండగలా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె నూలు వడికారు. చేనేత భీమాను ప్రభుత్వం అమలు చేయడాన్ని స్వాగతించారు. చేనేత బంధు ప్రకటించి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. అర్హులైన నేత కార్మికులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నారాయణ, నరహరి, ఆడెపు శేఖర్, చిరంజీవులు, సత్యం, నరేందర్, కృష్ణ, బాబు, ఉపేందర్, రాజు, చంద్రయ్య, మల్లేశం, వెంకటేశం, ఉపేందర్ పాల్గొన్నారు.

**యాదగిరిగుటలో.....**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ0లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. రఘునాథపురం పద్మశాలి సంఘంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కకార్యనిర్వహన అధ్యక్షుడు బొద్దుల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు కటకం వెంకటేశం, రాచకొండ స్వామి, కటకం చిన్న వెంకటేశం, శ్రవణ్, ఆడెపు బాబు, బింగి బాలరాజు, బింగి రమేష్ మరియు కులస్తులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటయ్యే వరకు ఫీజులు చెల్లించవద్దు

**రాజపేట, ఆగస్టు 6 ,ప్రభాతవార్త:**

రాజాపేట మాంటిసోరి విద్యాసంస్థ లో జరగాల్సిన పేరెంట్స్, టీచర్స్ అసోసియేషన్ మీటింగ్ వాయిదా వేసిన సందర్భాన కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ యాదాద్రి బువనగిరి జిల్లా అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ కమల్ హాసన్ కలిసి త్వరలోనే మళ్లీ టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీని వేసి స్కూల్ ఫీజులు మరియు పుస్తకాల కొనుగోలు విషయంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ కమిటీ ఏర్పాటు చేసిన తర్వాతనే స్కూల్ ఫీజులు మరియు స్కూల్లో లీడ్ అనే ఆప్ మరియు లీడ్ పుస్తకాలు వాడల వద్ద అనే నిర్ణయం తీసుకుంటామని వారికి తెలియజేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ కమలహాసన్ పేరెంట్స్, టీచర్స్ కమిటీ మీటింగ్ తర్వాతనే ఫీజులు వసూలు చేయడం మరియు పుస్తకాల అమ్మకాలు జరుపుతామని తెలియజేశారు. గత నెలల రోజులుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్న మరియు కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఎంఈఓ డిఈఓలకి ఫిర్యాదు చేసినప్పటికీ వారు విచారణ జరిపి ఆర్జెడికి విచారణ రిపోర్టును పంపించామని చెప్పి స్కూల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ యాదాద్రి బువనగిరి జిల్లా అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి పిచ్చమ్మ మృతి తీరనిలోటు

**మోతె, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కర్కాయలగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమిరెడ్డి నర్సిరెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఆదివారం వారి నివాసంలో ఆమె చిత్రపటానికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, నూకల మధుసూదన్ రెడ్డి, గుండాల వీరస్వామి, పుల్లారెడ్డి ,అమృతారెడ్డి, ఉపేందర్ రెడ్డి , వెంకటేశ్వర్లు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి మృతి పట్ల నాయకుల సంతాపం

**పెన్ పహాడ్, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస రెడ్డి బావ తిప్పని నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన మృతి పట్ల ఎంపీపీ నెమ్మాది బిక్షం సంతాపం తెలిపారు. అనంతరం మృతదేహానికి పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని పరామర్శించించిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి, సర్పంచ్లు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మామిడి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల నాగార్జున, మామిడి పరంధాములు, మామిడి సైదులు తదితరులు ఉన్నారు.

## డయాలసిస్ సెంటర్ రోగులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఆలేరుటౌన్, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

ఆలేరు డయాలసిస్ పేషంట్లకు సీఎం కేసీఆర్ పెన్షన్ సౌకర్యం కల్పించడం ఎంతో గొప్ప వరమని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి డయాలిసిస్ రోగులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, పూల శ్రవణ్, వినయ్, ఎండీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**సూర్యాపేట, ఆగస్టు 07, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని బోనాల పండుగ సందర్భంగా శ్రీ ఊరముత్యాలమ్మ తల్లి దేవాలయానికి విచ్చేసి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, సీఐ ఆంజనేయులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలు ఘనంగా నిర్వహించారు.

## కొనసాగుతున్న విఆర్ఏల నిరవదిక దీక్షలు..

**చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

విఆర్ఎ న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విఆర్ఎల సంఘం నాయకులు ఆరోపించారు. విఆర్ఎల రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆదివారం 14వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో విఆర్ఎ సంఘం డివిజన్ అధ్యక్షులు కొమ్ము నరిసంహా, మండల గౌరవ అధ్యక్షులు మారుపాకల కరుణాకర్, అద్యక్షులు కానుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల భిక్షపతి, కార్యదర్శి సుక్క పారిజాత, కోశాధికారి అన్నెబోయిన మమత, డివిజన్ కోశాధికారి చింతల జ్యోతి, ప్రతినిధులు సుగ్రీవులు, జైహింద్, నర్సింహా, కోటయ్య, సాయన్న, బాలరాజు, అంజయ్య, రేణుక, రాధిక, రాజశేఖర్, కల్పన, శ్రీకాంత్ తదితరులున్నారు. కాగా అనంతరం బిఎస్‌పి సమీక్షా సమావేశం స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతలమయం ప్రాణ సంకటం

**చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

జాతీయ రహదారి 65 నుండి మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం మీదుగా ఏపూర్ గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు గుంతలు పడి కంకరతేలి ప్రమాదకంగా మారింది. ఈ రోడ్డు సుమారుగా 15 సంవత్సరాల క్రితం వేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటి వరకు కనీస మరమ్మత్తు పన ులు చేపట్టకపోవడంతో గుంతలు పడి దారుణంగా తయారైంది. రహదారి సామర్థ్యానికి మించి ఈ రహదారి గుం డా నిత్యం ఓ పరిశ్రమకు చెందిన వాహనాలు అధిక లోడుతో వెళ్తున్నాయి. దీంతో ఇటీవల కురిసిన వర్షాల కు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అంద ులో నీరు నిలిచి చెరువులను తలపిస్తు న్నాయి. దీంతో వాహనదారులు రాక పోకలకు ఇబ్బందులు పడడమే కాకు ండా రాత్రి సమయంలో గుంతలు కనిపించక ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. పలువురు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే నరకయాతనగా ఉంటుందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. ధ్వంసమైన రహదారుల మరమ్మత్తు పనులకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి గుంతలు పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

**రోడ్లను అభివృద్ధి చేయాలి: బుస్సు మధుసూదన్, గుండ్రాంపల్లి**

గుండ్రాంపల్లి నుండి ఏపూర్ గ్రామాలకు వెళ్లే బిటి రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలమయంగా మారింది. ద్విచక్రవ ాహనదారులు ఈ రహదారి గుండా వెళ్లాలంటే భయపడుతున్నారు. వాహనాలు అదుపు తప్పి ఎక్కడ పడతామోనని జంకుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లను అభివృద్ధి చేయాలి.

## ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

యాదాద్రి జిల్లా స్త్రి, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి సహకారంతో రహీంఖాన్‌గూడెంలోకు చెందిన గొంగళ్ల ఈశ్వరప్ప, జిట్టోజి భిక్షపతితుల కుటుంబాలకు సమకూర్చిన రూ.5 వేల చొప్పున ఆదివారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు.

## ఈ రహదారి బీటీ రోడ్డుగా మారేది ఎప్పుడో...!

**పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కష్టాలు తీరినా....?**

**పెన్ పహాడ్, ఆగస్ట్ 07, ప్రభాత వార్త:**



రెండు మండలాలను కలిపే ఆ రహదారి అధ్వానంగా మారి గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతున్న రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందించిన సంఘటనలు అనేకం ఉన్నాయి వివరాలోకి వెళితే,
మండలంలోని చివరి గ్రామమైన చెట్ల ముకుందాపురం నుండి మునగాల మండలం కొక్కిరిణి గ్రామానికి వెళ్లే రహదారి కొన్ని ఏండ్ల నాటినుండి మూడు కిలోమీటర్ల మేర లింకు రోడ్డు కావడంతో ఇరు గ్రామాలకు చెందినగ్రామస్తులు, ప్రయాణికులు, విద్యార్థులు రాకపోకలకు అతి సమీపంగా ఉన్న మునగాల మండలం చేరుకోవడానికి ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుంది దీనికి తోడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల వరకే ఉండడంతో చెట్ల ముకుందాపురం విద్యార్థులుపై చదువులు చదవాలంటే గ్రామం నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించడం కోసం ప్రతిరోజు విద్యార్థులు కాలినడకతో కొక్కిరిణి గ్రామంలోని పాఠశాలకు వెళ్లవాల్సి ఉండగా ప్రతి రోజు వెళ్లి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిపై వాహన శోధకుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండగా రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది. దీంతో రాకపోకలు సాగించాలంటే వాహనధారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు క ష్ట, నష్టాలకు గురవుతున్నారు. ఈ రాహదని బీటీ రోడ్డుగా మార్చితే ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించేందుకు వేసులుబాటు కలుగుతుందేమోనని ప్రయాణికులు, గ్రామస్తులు విద్యార్థులు ఆశా భావము వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఈ రాధారిని బీటీ రోడ్డుగా మార్చాలని సూర్యాపేట ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి జగదీష్ రెడ్డికి, కోదాడ ఎమ్యెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతి పత్రాలు కుడా ఇరు గ్రామాల గ్రామస్థులు అందించారు. ఇ ప్పటికైనా ఈ ర హదారిని బిటి రోడ్గా మార్చాలని రొండు గ్రామాల ప్రజలు కో రుతున్నారు.

ఫోటో 7 హెచ్‌ఎల్‌వై 4. నూతన వధూవరులతో ఎమ్మెల్సీ, తదితరులు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7៖**



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన కుందారపు సైదులుయాదవ్ కుమారుడు చంద్రప్రకాష్ ఉమభార్గవి వివాహం హాలియాలోని ఎస్అర్ గార్డెన్స్‌లో నిర్వహించగా వివాహా వేడుకలకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అశీర్వదించారు. కార్యకమ్రంలో మండల ఎంపీపీ సలహాదారుడు పురుషోత్తం, జిల్లా రైస్‌మిల్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, జలీల్‌ఖాన్, అవుల సైదులు, బొమ్మ సైఉదులు, అబ్దుల్ అలీ, అంజాద్‌ఖాన్, కొట్టాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**మిర్యాలగూడ రూరల్, అగస్టు 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట ్టణంలోని యోగాక ్లబ్‌లో అదివారం సే ్నహితుల దినోత ్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. క్లబ్ సభ్యులు వెంకటేశ ్వర్‌రావు యోగా సభ్యులకు సీ ్వటు ్ల పంపిణీ చేసి సే ్నహితుల దినోత ్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా పలువురు మాటా ్లడుతూ సే ్నహానికి మించిన దైవం లేదని, అన్నికంటే గొప ్పది సే ్నహమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, పంతులునాయక్, నాగభూషణం, వెంకన్న, లింగయ్య, మాలోతు దశరథనాయక్, పయిడిమర్రి సురేష్, వెంకట్‌రెడి ్డ, శ్రీనివాస్‌రెడి ్డ, అంజిరెడి ్డ, మకా ్లనాయక్, శంకర్‌నాయక్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు భోనాలు

**మోటకొండూర్, ఆగస్టు 07 ప్రభాతవార్త :**

మోటకొండూర్ మండల పరిధిలోని అమ్మనబోలు, వర్టూరు గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవతలకు ఊరేగింపుగా భోనాలు తీసుకెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యంగా సమర్పించారు. తమ ఊరు చల్లగా ఉండాలని, గొడ్డు, గోద, ప్రజలు క్షేమంగా ఉండే విధంగా దీవించాలని గ్రామ దేవతలను ప్రార్ధించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్‌లు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీవిగ్రహ ప్రతిష్టాపన కోసం భూమి పూజ

**భువనగిరి, ఆగస్టు 07 ప్రభాతవార్త :**

పట్టణంలోని చెరువు కట్ట మీద శివాజి విగ్రహ ప్రతిష్టాపన కోసం హిందూవాహిణి ఆద్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భువనగిరి చెరువు కట్టమీద శివాజి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దేశభక్తి పెపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కడారి శివకుమార్, ఉప్పుల అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవం

భువనగిరి, ఆగస్టు 07 ప్రభాతవార్త :



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయగిరి కమాన్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేనేత ర్యాలీని ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1905వ సంవత్సరంలో బెంగాల్ విభజన విదేశీ వస్తు భహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం అనే నినాదం పురస్కరించుకుని స్వతంత్ర భారతదేశంలో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల అభివృద్ధి పరుచుకొనుటకు చేనేత మగ్గాలను దేశవ్యాప్తంగా ఆదరణ కలిగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను సన్మానం, సబ్సిడీ చెక్కుల బహుకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య జ్యోతి ప్రజ్వలనతో ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొంగిడి సునితా మాట్లాడుతూ కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ జీవన ప్రమానాలు మెరుగుపర్చుటకు అభివృధి మరియు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు 110.41 లక్షలు విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం పొదుపు పథకం కింద నమోదు చేసుకున్న కార్మికులకు మార్చింగ్ గ్రాంట్ క్రింద పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాల కళ నైపుణ్యానికి, సంస్కృతిక వారసత్వ సంపదకు ప్రోత్సహిస్తామని వారి అబివృద్ధికి తోడ్పడుతూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా చేనేత జౌళి సహ సంచాలకులు ఎం.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి వద్ద జెడ్పిచైర్మన్ పూజలు

భువనగిరి, ఆగస్టు 07 ప్రభాతవార్త :



పట్టణంలోని హనుమాన్‌వాడ బొడ్రాయి వద్ద జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతియుత మార్గంలో ప్రయాణించాలని అలాగే ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, పిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, ఎలిమనేటి సుమన్‌రెడ్డి, డొప్ప వెంకటేష్, నరలం శ్రీనివాస్ యాదవ్, కుక్కదూగు సత్యనారాయణ, బీసుకుంట్ల సత్యనారాయణ, హిఒక్కార్ సజల్‌లాల్, దిడ్డికాడి భగత్, పాశం శివానంద్ తదితరులు ఎల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడిలో కుంభం ప్రత్యేక పూజలు

భువనగిరి, ఆగస్టు 07 ప్రభాతవార్త :

పట్టణంలోని రేణుక ఎల్లమ్మ గుడిలో డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఎల్లమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ తోటకూరి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజి కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, కుక్కదూగ సోమయ్య, పాశం శివానంద్, నరముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త :

చేనేత కార్మికుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పోచంపల్లి పట్టణంలోని టై అండ్ డై సిల్కు చీరల ఉత్పత్తిదారుల సంఘం భవనంలో అంకం పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చేనేత కార్మికుల ఆర్ధిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి శాఖ మాత్యులు కేటిఆర్ రాష్ట్రంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతీ వారంలో సోమవారం చేనేత వస్త్రాలు ధరించాలని ఆదేశించినట్లు తెలిపారు. చేనేత వస్త్రాల వినియోగం పెరిగి చేనేతలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, చేనేత నాయకులు అంకం పాండు, కౌన్సిలర్లు కర్నాటి రవి, సామల మల్లారెడ్డి, పెద్దల చక్రపాణి, కుడికాల అఖిల బల్‌రాం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని వరద ఉధృతి

## ఆగిపోయిన రవాణ సౌకర్యాలు

గుండాల, ఆగస్టు 07 ప్రభాతవార్త :



కుండపోతగా కురుస్తున్న వర్షాలతో రోజు రోజుకు గుండాల మండలంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రధానంగా నూనెగూడెం, గుండాల, తుర్కలాషపురం, బండకొత్తపల్లి, మరిపడిగ, సీతారాంపురం గ్రామాల మధ్యగల కాజ్‌వేపై వరద ఉధృతి ప్రవహిస్తుండడంతో సదరు ప్రజలు అష్టకష్టాల పాలవుతున్నారు. ప్రధానంగా తుర్కలాషపురం నుండి వయా బంజరుబావి మీదుగా బండకొత్తపల్లికి వెళ్లే దారి మధ్యలోగల బిక్కేరు వాగు గత వారం రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిసర రైతులు మూగ జీవాలను కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్న కనికరం చూపే నాథుడే కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్యలోగల కాజ్‌వేకు సమీపంతో వరద ప్రవాహానికి పూర్తిగా రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# గ్రామ దేవతలను పూజించడం మన సంస్కృతి

కోదాడ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

గ్రామ దేవతల పండుగలు నిర్వహించుకోవడం మన సంస్కృతి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జి శశిధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో ముత్యాలమ్మ పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం శాంతియుత వాతావరణానికి పేరుగాంచిందని దురదృష్టవశాత్తు కోదాడ పేరుగాంచిన దురదృష్టవశాత్తు కోదాడ నియోజకవర్గంలో అరాచక అభద్రత భావం కలిగిన పాలన కొనసాగుతుందని త్వరలో కోదాడ నియోజకవర్గ ప్రజలకు ఈ కష్టాలు తొలగిపోతాయన్నారు. గతంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ది చెందిందని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కొన్ని వర్గాల వారిని కొన్ని శక్తులు బెదిరింపు ధోరణులకు పాల్పడుతున్నాయని దురదృష్టకర విషయంగా భావించారు. ముత్యాలమ్మ తల్లి దయతో ఇటువంటి తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లను కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, జలగం సుధీర్, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, సుశీల రాజు, గుండపునేని నాగేశ్వరరావు, మదార్, రమా నిరంజన్‌రెడ్డి, షాబుద్దీన్, గంధం యాదగిరి, సామినేని ప్రమీల, స్వామినాయక్, వట్టివెళ్ల రవీందర్‌రెడ్డి, చింతలపాటి సైదయ్య, ఆలేటి చినసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ

నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని బోనాలు సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని ముత్యాలమ్మను వేడుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.

# గ్రామదేవతలకు పూజలు చేయడం సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం

కోదాడ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ జాతర(బోనాల పండుగ) ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పాడి పంటలు, పశు పక్ష్యాదులు, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగం

కోదాడ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతి అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ముత్యాలమ్మ గుడిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ పండుగ నిర్వహించడం అనాదిగా వస్తుందని, ముత్యాలమ్మ తల్లిని దర్శించుకోవడంతో గ్రామంలో ప్రజలకు ఆయురారోగ్యాలు, పాడి పంటలు కలుగుతాయని ప్రజల గట్టి విశ్వాసమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పండుగల్లో ప్రభుత్వ భాగస్వామ్యమై ప్రజల నమ్మకులు, విశ్వాసాలకు అండగా ఉంటుందన్నారు. ముత్యాలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ముత్యాలమ్మ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ముత్యాలమ్మ పండుగ, ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, ఖదీర్, కోట మధు, మైసా రమేష్, చందర్‌రావు, వంటిపులి శ్రీనివాస్, ఖాజా, బెజవాడ శ్రావణ్, చింతల నాగేశ్వరరావు, సాదిఖ్, బత్తుల ఉపేందర్, గంధం పాండు, వంశీ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, వెంకన్న, అంజి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హర్ ఘర్ తిరంగ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా రూపకల్పన చేసిన నడిగూడెం కోటలో కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు గురుకుల పాఠశాల విద్యార్థులు గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ భానుశ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు మాట్లాడుతూ స్వతంత్ర భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంట్లో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్యను స్మరించుకోవాలని, స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ మతీన్, పోస్టల్ సిబ్బంది వీరబాబు, అహ్మద్, శరత్, పవన్‌కుమార్, పుల్లయ్యచౌదరి, వెంకన్న, నజీన్, వెంకటేశ్వర్లు, శృతి, రోజా, మునీర్, మల్లేష్, కవిత, మల్లారెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కోటయ్య, సత్రు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

మునగాల, ఆగస్టు 7 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతోనే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట ఆర్వీ ఫెర్టిలిటీ, కార్డియాక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లంకొండ రామ్మూర్తిగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హైస్కూల్ నందు సదరు ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు సుమారు 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు అలక ప్రేమ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ప్రజలకు ఆరోగ్య సహాయంగా అన్ని మండలాలు, గ్రామాల్లో వీలును బట్టి భవిష్యత్‌లో ఇదే విధంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, అంజయ్యగౌడ్, కాంసాని కృష్ణమూర్తి, అమరగాని సుమన్, హాస్పిటల్ సిబ్బంది వేణుగౌడ్, సాగర్ గౌడ్, సాయికృష్ణ, వేణు, చందు, రాజలక్ష్మి, శారద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**అనంతగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఘనంగా గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో బిసి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు దేగ కొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ పండుగ నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని, ముత్యాలమ్మ తల్లి దీవెనలు గ్రామంలోని ప్రజలందరికీ ఉంటాయని, గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలు, పాడి పంటలు కలుగుతాయని, ప్రజలు బలమైన విశ్వాసంతో పండుగ నిర్వస్తారన్నారు. మండల ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనేపల్లి వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ దేగబాబు, ఈదుల కృష్ణయ్య, గోపాలస్వామి, నాగుల్, కతిమాల వెంకన్న, శ్రీకాంత్ యాదవ్, నవీన్, వెంకటేష్, లింగయ్య, అయ్యప్ప, కమలాకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**అనంతగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 38 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించిన బాల్య మిత్రులంతా స్నేహితుల దినోత్సవం సందర్భంగా గోండ్రియాలలో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో గడిపారు. మిత్రులంతా ఫ్రెండ్‌షిప్ డే కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నీరజ, గొలుసు పద్మ, నెల్లూరి పద్మావతి, దోసపాటి నాగమణి, నెల్లూరి జాన్సీలక్ష్మి, చింతల చంద్రం, దనమూర్తి, ఎర్ర రవి, అనంతు కోటేశ్వరరావు, రాజారావు, వెంకటరెడ్డి, పాలడుగు గోపాలకృష్ణ, రాంబాబు, వెంకటనర్సయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నారబోయిన రవి



**మునుగోడు, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మరగోని లాలయ్య మంగమ్మల కుమారుడు రవికుమార్ ముదిరాజ్ – ప్రియాంకల వివాహ వేడుకలకు ఆదివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, జినుకల లింగయ్య, జినుకల లోకేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర ్వదించారు.

## కొనసాగుతున్న విఆర్ఎల నిరవదిక దీక్షలు..

**చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

విఆర్ఎ న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విఆర్ఎల సంఘం నాయకులు ఆరోపించారు. విఆర్ఎల రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆదివారం 14వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో విఆర్ఎ సంఘం డివిజన్ అధ్యక్షులు కొమ్ము నరిసంహా, మండల గౌరవ అధ్యక్షులు మారుపాకల కరుణాకర్, అధ్యక్షులు కానుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల భిక్షపతి, కార్యదర్శి సుక్క పారిజాత, కోశాధికారి అన్నెబోయిన మమత, డివిజన్ కోశాధికారి చింతల జ్యోతి, ప్రతినిధులు సుగ్రీవులు, జైహింద్, నర్సింహా, కోటయ్య, సాయన్న, బాలరాజు, అంజయ్య, రేణుక, రాధిక, రాజశేఖర్, కల్పన, శ్రీకాంత్ తదితరులున్నారు. కాగా అనంతరం బిఎస్‌పి సమీక్షా సమావేశం స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కేంద్రాలుగా మారిన తొలిమెట్టు శిక్షణ కేంద్రాలు



**మునుగోడు, ఆగస్టు 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కేంద్రాలను పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కేంద్రాలుగా మార్చడం సరైంది కాదని టిపిటిఎఫ్ జిల్లా భాద్యులు కె. రత్నయ్య, టిఎస్ యుటిఎఫ్ జిల్లా భాద్యులు గేర నరసింహ, ఎస్‌టియు జిల్లా భాద్యులు విజయప్రసాద్‌లు విమర్శించారు. ఆదివారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలో చేపట్టిన రెండవ విడత తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాల సందర్భంగా శిక్షణ కేంద్రాల్లోనే శిక్షణ జరుగుతున్న సమంలోనే పిఆర్‌టియు బాద్యులు సభ్యత్వాలు ఇవ ్వడం ఏమిటని ప్రశ్నించారు. అదే విధంగా కనగల్, చండూరు, మర్రిగూడ, చింతపల్లి, తిరుమలగిరి సాగర్, తిప్పర్తి, గుర్రంపోడు మండలాల్లో సైతం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు భిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డిలు వారి అనుచరులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారన్నారు. వారి సంఘ గొప్పతనం గురించి ప్రచారం చేసుకోవడం, కొన్ని మండలాల్లో శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు సంఘం తరపున భోజనాలు ఏర్పాటు చేయడం, కోర్సు డైరెక్టర్‌లను, ఎంఈవో, రిసోర్స్‌పర్సన్‌లను సన్మానించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇలా చేయడం విద్యాశాఖ మార్గనిర్దేశకాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఆయా మండలాల్లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమ ఫోటోలను సేకరించి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సతీష్‌కుమార్, సుధాకర్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

యాదాద్రి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి సహకారంతో రహీంఖాన్‌గూడెంలోకు చెందిన గొంగళ్ల ఈశ్వ రప్ప, జిట్టోజి భిక్షపతితుల కుటుంబాలకు సమకూర్చిన రూ.5 వేల చొప్పున ఆదివారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7:**

అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన కుందారపు సైదులుయాదవ్ కుమారుడు చంద్రప్రకాష్ ఉమభార్గవి వివాహం హాలియాలోని ఎస్అర్ గార్డెన్స్‌లో నిర్వహించగా వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అశీర్వదించారు. కార్యకక్రమంలో మండల ఎంపీపీ సలహాదారుడు పురుషోత్తం, జిల్లా రైస్‌మిల్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, జలీల్‌ఖాన్, అవుల సైదులు, బొమ్మ సైఉదులు, అబ్దుల్ అలీ, అంజాద్‌ఖాన్, కొట్టాల శ్రీనుపాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**మిర్యాలగూడ రూరల్, అగస్టు 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట ్టణంలోని యోగాక ్లబ్‌లో అదివారం సే ్నహితుల దినోత ్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. క్లబ్ సభ్యులు వెంకటేశ ్వర్‌రావు యోగా సభ్యులకు సీ ్వటు ్ల పంపిణీ చేసి సే ్నహితుల దినోత ్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట ్లాడుతూ సే ్నహానికి మించిన దైవం లేదని, అన్నికంటే గొప ్పది సే ్నహమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, పంతులునాయక్, నాగభూషణం, వెంకన్న, లింగయ్య, మాలోతు దశరథనాయక్, పయిడిమర్రి సురేష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, మక్లా్లనాయక్, శంకర్‌నాయక్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**రామన్నపేట, ఆగస్టు7 ప్రభాతవార్త**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానికంగా చేనేత కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ర్యాలి నిర్వహించి, గాంధీజి ,కొండ లక్ష్మణ్ బాబుజి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ మాజి జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేశ్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను ప్రతిఒక్కరూ ఆదరించి ఆర్ధిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు రచ్చ యాదగిరి, సురపల్లి యాదగిరి, పెండె వేణు, బోడ సుదర్శన్, గంజి శ్రీరామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్పూర్తితో పోరాటాలు చేయాలి

**నకిరేకల్ ఆగస్టు 7 ప్రభాతవార్త**

క్విట్ ఇండియా స్పూర్తితో పోరాటాలు చేయాలని సిపిఐయం.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. ఆదివారం సిపిఎంపార్టీ మండల,పట్టణ కమిటీల సమావేశం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా కందాల ప్రమీల మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల,ప్రజా సమస్యలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు భరించలేనంతగా పెరిగినాయి. తలదాచుకోవడానికి గూడులేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్రూం ఇండ్లను ఇంతవరకు ఎవరికి ఇవ్వలేదు. వీటిని సాధించుకోవడానికి పోరాటాలు చేయాలన్నారు. భారత స్వాతంత్రోధ్యమాన్ని బి.జె.పి. వక్రీకరిస్తున్నదని ఇది దుర్మార్గపు చర్య. క్విట్ ఇండియా ఉధ్యమస్పూర్తితో స్థానిక సమస్యలపై, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐయం. మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, వంటెపాక క్రిష్ణ, సిహెచ్ నాగమణి, పి. శశికళ, సాకుంట్ల నర్సింహ, అక్కెనపల్లి సైదులు, లక్ష్మినర్సు, కంబాల సోమయ్య, పుట్ట సత్తయ్య, టి. శ్రీనివాసరెడ్డి, యర్కల అంజయ్య, పరమేష్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**కొండమల్లేపల్లి,ఆగస్టు 7 ప్రభాతవార్త**

ఉరి వేసుకుని పదవ తరగతి విద్యార్థి ఇంట్లో హత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎన్ఐ నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని నాగార్జునసాగర్‌రోడ్డులోని రేయిన్బో స్కూల్ వెనుక మానుపాటి నాగేంద్ర– సరోజ దంపతులు నివాసం ఉంటున్న క్రమంలోనే దేవరకొండ రోడ్డులోని ఒక అపార్ట్మెంట్లో కూలీపనిచేస్తూ నాగేంద్ర గుండెపోటుతో గత ఐదు సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో సరోజ దేవరకొండ రోడ్డులోని ఇద్దరు కుమారులను తీసుకుని సాగర్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. సరోజ పెద్ద కుమారుడు మానుపాటి నితిన్ (16) కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మృతుని తమ్ముడు హైదరబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదవుతున్నాడు. అదివారం ఉదయంమృతుని తల్లి సరోజ, అమ్మమ్మ కలిసి తుర్కయాంజల్లోని దేవాలయం దైవదర్శనాని వెళ్లారు. దీంతో ఇంట్లో తాతా. నితిన్ మాత్రమే ఉన్నారు. ఈక్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో మృతుడు నితిన్ ఉరి వేసుకుని మృతి చెందడంతో తాతా చూసి మృతుని తల్లికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన తల్లి మాల్ నుంచి వెనుదిరిగారు. గత ఐదు సంవత్సరాల క్రితం భర్త ఇప్పుడు చేతికొచ్చే సమయంలో కొడుకు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో సరోజ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐ నారాయణరెడ్డి తెలిపారు.

## గుంతలమయం ప్రాణ సంకటం



**చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

జాతీయ రహదారి 65 నుండి మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం మీదుగా ఏపూర్ గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు గుంతలు పడి కంకరతేలి ప్రమాదకంగా మారింది. ఈ రోడ్డు సుమారుగా 15 సంవత్సరాల క్రితం వేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటి వరకు కనీస మరమ్మత్తు పన ులు చేపట్టకపోవడంతో గుంతలు పడి దారుణంగా తయారైంది. రహదారి సామర్ధ్యానికి మించి ఈ రహదారి గుండా నిత్యం ఓ పరిశ్రమకు చెందిన వాహనాలు అధిక లోడుతో వెళ్తున్నాయి. దీంతో ఇటీవల కురిసిన వర్షాల కు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అంద ులో నీరు నిలిచి చెరువులను తలపిస్తు న్నాయి. దీంతో వాహనదారులు రాక పోకలకు ఇబ్బందులు పడడమే కాకు ండా రాత్రి సమయంలో గుంతలు కనిపించక ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. పలువురు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే నరకయాతనగా ఉంటుందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. ధ్వంసమైన రహదారుల మరమ్మత్తు పనులకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి గుంతలు పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే చేనేత వస్త్రాలను మేమే కొనుగోలు చేస్తాం

**భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత వస్త్రలను ప్రభుత్వం కొనగోలు చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పురపాలక కేంద్రంలో జాతీయ చేనేత దినోత్స వం పురస్కరించుకుని పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వస్తే కార్మికులను అన్ని రకాలుగా ఆదుకుంటామని చేనేత పరిశ్రమను మెరుగుపరుస్తామని చేనేత మగ్గాలకు జియో ట్యాగింగ్ కల్పిస్తామని హామి ఇచ్చారు. చేనేత కార్మికులు 360 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏ ఒక్క చేనేత కార్మికునికి ప్రభుత్వం పరిహారం అందించలేదన్నారు. ప్రస్తుతం చేనేత పరిశ్రమ నిర్వీర్యం అయ్యి చేనేత కార్మికుల దుస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. కార్మికుల దుస్తితికి కెసిఆర్ బాధ్యుడు అన్నారు. ఎన్నికల ముందు చేనేత రంగానికి ఇచ్చిన హామిలను ప్రభుత్వం విస్మరించిందని, కార్మికులకు సబ్సిడిపై నూలు అందడంలేదని, తయారు చేసిన వస్త్రాలను కొనుగోలు లేక ఇబ్బంది పడుతునారన్నారు. ఎన్నికలు వస్తే డబ్బులు ఇస్తే ఓటు వేస్తారనే విధానంతో కేసిఆర్ పనిచేస్తున్నారన్నారు. చేనేత రంగం బలోపేతం కోసం ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజి ఎంతగానో కృషి చేశారన్నారు. చేనేత సహకార సంఘానికి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రొఫసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. జయశంకర్ బ్రతికి ఉన్నపు ్పడు తెలంగాణ కోసం పనిచేస్తున్న వ్యక్తిని అవమానించావని కేసిఆర్‌పై నిప్పులు చెరిగారు. ప్రొఫెసర్ జయశంకర్‌ను అవమానించిన వ్యక్తిని చేనేత సమాజం సహిం చదన్నారు. 100 కోట్లతో మిత్ర పథకాన్ని తెస్తామని చెప్పి మాటమార్చిన మూర్ఖుడు కేసిఆర్ అన్నారు. 3వ ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా చేనేత కార్మికులకు భీవ ా పథకాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. 8 సంవత్స రాల కాలంలో 360 మంది చేనేత కార్మికులు చనిపోతే పరిహారం ఇవ్వకుండా పంజాబ్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం



చెల్లించారన్నారు. జాతీయ చేనేత దినోత్స వాన్ని ప్రకటించి చేనే త గొప్పతనాన్ని, చేనేత కళను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడిదే అని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం నరేంద్రమోడి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రం నిధులు ఇస్తుంటే చేనేత రంగాన్ని కేసిఆర్ గాలికి వదిలేశారన్నారు. అనంతరం పలువురు చేనేత కార్మి కులను సన్మానించారు. మాజి జెడ్పిటిసి గోరంటి సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో సువ వారు 200 మంది బండి సంజయ్ ఆద్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి ఓబిసి అద్యక్షులు ఆలె బాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్య క్రమంలో నాయకులు పివి శ్యాంసుందర్‌రావు, గూడూరు నారాయణరెడ్డి, జిట్ట బాలకృష్ణరెడ్డి, పొన్నాల శ్రీనివాసులు, ఆదెల శ్రీకాంత్, లక్ష్మినారాయణ, జాజుల శ్యాం, మునునూరి యాదగిరి, మనోహర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, వల్లాల శ్రీరాములు, నందీశ్వర్, ఎన్నం శివకుమార్, చేనేత నాయకులు కర్నాటి దనుంజయ, నోముల గణేష్, సురుకంటి జ్యోతి రంగారెడ్డి పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టుకు కలకళ

**పోటెత్తిన జనం**



డిండి ప్రాజెక్టులో సందర్శకుల దృశ్యం.

**డిండి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

డిండి ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది. ఎగువన భారీగా వర్షాలు కురిసి వరదనీరు తీవ్రంగా రావడంతో డిండి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. డిండి ప్రాజెక్టు సామర్థ్యం 36 అడుగులు కాగా ఆదివారం సాయంత్రం నాటికి 35.8అడుగులకు చేరింది. అది అర్ధరాత్రి వరకు పూర్తి మట్టానికి చేరుకవచ్చునని తెలుస్తోంది. కాగా ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1200 క్యూసెక్కులు ఉండగా, పంటపొలాలకు అవుట్ ఫ్లో 150 క్యూసెక్కులు ఉన్నట్లు నీటి పారుదలశాఖ ఎయి ఫయాజ్ తెలిపారు.

**సందర్శకుల తాకిడి..** డిండి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి నిండటంతోపాటు అలుగు పోస్తుండటంతో భారీగా సందర్శకులు వస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా పర్యాటకులతో కిటకిటలాడుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల తాడికి మరింత పెరగనుంది.

## కలిసికట్టుగా 10 గంటలు శ్రమించిన కుర్రారం రైతులు, గ్రామస్తులు



తెగిపోయిన కుర్రారం చెరువు అలుగుకు అడ్డుకట్ట వేస్తున్న దృశ్యం

**రాజాపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన వానలతో నిండిన అతిపెద్ద కుర్రారం చెరువు అలుగు తెగిపోవడంతో ఆదివారం సర్పంచ్ భర్త బాలస్వామి పాలకవర్గం రైతులు గ్రామస్తులు సుమారు పది గంటల పాటు శ్రమించి అడ్డుకట్ట వేశారు. సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి ఏ పనులు చేపట్టకపోవడంతో చెరువులో నీటిని కాపాడుకునేందుకు గ్రామస్తులు ట్రాక్టర్లు జెసిబి లతో అలుగు వద్ద కట్టను ఏర్పాటు చేసి నీటిని కాపాడుకున్నారు. ఈ విషయంపై అధికారుల నిర్వహణ పట్ల రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేపట్టిన పనులు నాణ్యత లోపం వల్లే చెరువు అలుగు తెగిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హైవే అధికారులు తగు చర్యలు చేపట్టి వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ స్వామివారికి వెండి కలశాల బహుకరణ



వెండి కలశాలు అందజేస్తున్న దృశ్యం

**యాదగిరిగుట్ట, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఆదివారం కొడకండ్ల ఆండాళమ్మ జ్ఞాపకార్థం కుమార్తె ముడుంబై జానకీ దేవి 2వెండి కలశములను స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో మొదటగా ప్రత్యేక పూజలు చేశారు. మాధవాచార్యులు ఇతర అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు సంఘీభావం

**ఆర్థిక సహాయం అందజేసిన దైద సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్**



**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్‌లను తీర్చాలని, వారి డిమాండ్‌లు తీరేదాకా వారి పోరాటానికి తాము వెన్నంటి ఉంటామని తమ పూర్తి సంఘీభావాన్ని అందజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దైద రవీందర్ అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో వీఆర్‌ఏల నిరవధిక సమ్మెకు మద్దతిసస్తూ నిరసన శిబిరంలో మండల పార్టీ అధ్యక్షుడు బతుల ఉషయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏలకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ గ్రామాలలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న వారిని అన్యాయం జరుగుతందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి, జిల్లా నాయకులు యానాల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, కొంపెల్లి సైదులు, వడ్డే భూపాల్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యానారాయణ, చిరుమర్తి ఉపేందర్, వడ్డేగోని నరసింహ, సమ్మద్, ప్రసాద్ ,బోడిగె స్వామి, వీఆర్‌ఏ మండల అధ్యక్షుడు బొల్లెద్దు లింగస్వామి, ఎల్లయ్య, జాని , అవంతి, సంతోష్, రజిత, కల్పన, అంతమ్మ, ముత్తమ్మ, రాములు, బాలయ్య, భీమయ్య, నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి తెప్పోత్సవము



**బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం వెంకిర్యాల రగామంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆద్వర్యంలో గంగమ్మ తల్లికి తెప్పొత్స వం, బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను ఊరేగింపు నిర్వహించి కట్ట మైసమ్మ, తోట్ల మైసమ్మ, పోచమ్మ దేవతలకు సమర్పించారు. వేడుకల్లో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పూస జహాంగీర్, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వెంకట్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదు**

**నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని దుర్భాషలాడే అర్హత అద్దంకి దయాకర్‌కు లేదని, తన స్థాయి తెలుసుకున్నాకే ఇతరులపై నోరుజారాలని, మాట వెనిక్కి తీసుకుని కోమటిరెడ్డికి వెంటనే క్షమాపణలు తెలిపాలని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దైద రవీందర్ డిమాండ్ చేశారు. మునుగోడులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కోమటిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దయాకర్ వెంటనే కోమటిరెడ్డికి క్షమాపణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దయాకర్ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి వడ్డెగోని నర్సి ంహ్మా, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు యాదయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, శిగ విష్ణు, యానాల రాంరెడ్డి, కొంపల్లి సైదులు, కొమ్మనబోయిన మల్లేష్ మండల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సభ వద్ద పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్

**భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో నిర్వహించిన బ ండి సంజ య్ బహిరంగసభ వద్ద ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్ చేశాడు. పెట్రోల్ బాటిల్ పటుకొని స్టేజీ ఎక్కే ప్రయత్నం చేశాడు. ఆవ్యక్తి దగ్గర ఉన్న పెట్రోల్ బాటిల్‌ను లాక్కొని కార్యకర్తలు పోలీసులకు అప్పగించారు. బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు బండి సంజయ్‌కు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపణలు వినవస్తున్నాయి. పెట్రోల్ బాటిల్‌తో హంగామా చేసిన వ్యక్తిని పొ లీ సులు తీసుకెళ్లలేదని, ఆసంఘటన గురించి మాకేం తెలియదని పోలీసులు బుకాయిస్తున్నారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రకు గ్రావ ాల్లో విశేష స్పందన లభిస్తుంది. ఈ బహిరంగసభకు ఓ వ్యక్తి కావాలనే పెట్రో లుబాటిల్‌తో వచ్చినట్లు తెలుస్తుంది. ఈ సంఘటన జరిగినా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.